రూ.50 కోట్లతో కాళహస్తి రైల్వేస్టేషన్ అభివృద్ధి

శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి గురువారం పరిశీలించారు.స్టేషన్ మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని అయిన తనిఖీ చేశారు.పాత ఎల్సి గేట్నెంబర్ 28 వద్ద అండర్ పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా వారి అభ్యర్థన మేరకు రైల్వేఅధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిశీలిస్తామని ఎంపి హామి ఇచ్చారు.స్టేషన్లో వసతి సైన్బోర్డులు,తాగునీరు తదితర వాటిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.గతంలో కాళహస్తి రైల్వేస్టేషన్ నుంచి గుంటూరు-తిరుపతి, గూడూరు-తిరుపతి ప్యాసింజర్, చైన్నై-రేణిగుంట, నెల్లూరు-మెమూ ప్యాసింజర్లను కోవిడ్ముందు నిలిపి వేశారని ప్రయాణికులు ఎంపికి తెలియజేశారు. వాటి పునరుద్ధరణకోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

పవిత్రత కాపాడాల్సిన బాధ్యత మీపైనే !

సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలపై దృష్టి పెట్టండి
త్వరితగతిన శ్రీవారి దర్శనం కల్పించాలి
టిటిడి పెద్దలకు సిఎం చంద్రబాబు నిర్దేశం

తిరుమల, నవంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడటంలో మీరే రోల్ మోడల్గా నిలవాలని సిఎం చంద్రబాబునాయుడు టిటిడి పాలకమండలికి నిర్దేశం చేశారు. అదే భావనతో టిటిడి అధికారులు పనిచేయాలని సూచించారు. సామాన్యభక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. అధునాతన సాంకేతికతను అమలుచేసి త్వరితగతిన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించడంపై ప్రణాళికలు అమలుచేయాలని స్పష్టం చేశారు. అనవసర నిధులు దుబారా కాకుండా చూడాలని, ప్రతి పైసా భక్తుల సౌకర్యాలకే వినియో గించాలని సిఎం చెప్పారు. లక్షలాదిమంది భక్తులు వస్తున్న తిరుమలలో భద్రత,సౌకర్యాలు మెరుగుపరచాలని తెలిపారు. మెరుగైన సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీలేని ధోరణితో పనిచేయాలన్నారు. గురువారం అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ అభివృద్ధి పనుల్లో పాల్గొన్న చంద్రబాబు టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, పాలకమండలి సభ్యులు, టిటిడి ఈఓ అనిల్కుమార్సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఓ వీర బ్రహ్మంతో సమావేశం నిర్వహించారు. భక్తులు ఎంతో పవిత్రంగా మొక్కుబడులుగా సమర్పిం చుకునే కానుకలకు జవాబుదారీ తనం ఉండాలని, వాటిని సక్రమంగా వినియోగించాలన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతి నిచ్చేలా సుందరీకరణ చేయాలన్నారు. పచ్చదనం పెంపుకు అధికారులు చొరవతీసుకోవాలని సూచించారు. తిరుమలకొండపై భక్తుల గోవిందనామస్మరణ తప్ప మరెలాంటి మాటలు వినిపించకూడదని, రాజకీయవ్యాఖ్యలు చేయకుండా మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. దేవుని ఆశీస్సులకోసం వస్తున్న ప్రముఖులు, సామాన్యభక్తులు మదిలో ఆ దేవుని రూపాన్ని తలచుకునేలా తిరుమలను తీర్చిదిద్దాలని, నిధులు సద్వినియోగించుకోవాలన్నారు. .తప్పుచేసిన వారిని ఆ శ్రీవారే శిక్షిస్తున్న సందర్భాలను టిటిడి పాలకమండలితో చర్చలో తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నా సామాన్యభక్తునిగానే శ్రీవారిని దర్శించుకొంటున్నానని మనసలోని మాటను వెల్లడించారు. శ్రీవారిసేవకు సేవలను మరింతగా విస్తృతం చేసి, వైద్యరంగంలోనూ ఆ సేవలు వినియోగించుకోవాలన్నారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి భక్తులకు సేవలందించి విజయవంతం చేయాలని సిఎం నిర్దేశం చేయడం మరింత బాధ్యతను గుర్తుచేసినట్లయింది. అనంతరం ఇటీవల తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అదనపు సేవలు, పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అమలు విధానం టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఈఓ సింఘాల్, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి సిఎంకు వివరించారు.

పుల్లారెడ్డి కండ్రిగలో దంపతులపై హత్యాయత్నం

భార్య మృతి: భర్త ఆసుపత్రి పాలు- ఆర్థిక లావాదేవీలా, ఆస్తితగాదాలా? -కారణాలు తెలియక తలలుపట్టుకుంటున్న పోలీసులు

మృతి చెందిన జయమ్మ, ఫైల్ ఫోటో

శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో పేరెన్నిక గన్న దంపతులపై దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారు.అయితే దుండగులు వంటగది కిటికిని గ్యాస్ కట్టర్లో కట్చేసి లోపలకు దిగారు. ఆధారాలు దొరకకుండా మిరప్పొడి చల్లారు.ఈ దారుణానికి కారణాలేమిటి? అనేది పోలీసులకు కూడా అంతుపట్టక తలలు పట్టుకుంటున్నారు. ఓ పాఠశాలను ఎంతో కాలం సమర్థవంతంగా నిర్వహించిన మహాదేవరెడ్డి దంపతులను దారుణంగా హతమార్చటానికి కారణాలేమిటి? ఆర్థిక లావాదేవిలా? లేక ఆస్తి వివాదాలా? దొంగతనానికి వచ్చిన వారు నగలు,నగదు తీసుకెళ్ళాలి కదా అనేది చర్చనీయాంశంగా మారింది.అయితే బంధువులు నోరుమెదపకపోవటంతో పోలీసులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి ,చోటుచేసుకుంది.)

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. హత్యకుగురైన వారి తండ్రి మహాదేవరెడ్డి ఎంతోకాలం ఆర్సిపి గురుకులాన్ని నిర్వహించారు.అయితే వయస్సు పైబడటంతో మహాదేవరెడ్డి,జయమ్మలు ప్రత్యేకంగా ఊరు బయట పొలిమేరలో అత్యాధునిక భవనాన్ని నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు.అయితే గురువారం వేకువ జామున గుర్తుతెలియని వ్యక్తులు వంటగది కిటికిలను గ్యాస్ కట్టర్లో కట్ చేసి ఇంటి లోపలకు ప్రవేశించారు. పడక గదిలో ఉన్న భార్య భర్తలపై దాడి చేసారు. జయమ్మ వద్ద ఉన్న బొందుచైను, బంగారు గాజులు వెరసి 48 గ్రాముల నగలను లాక్కున్నారు. అయితే ఇంకేమి తాకలేదు. అయితే ఇంటిలోని బీరువాలో నగదు ఇతర విలువైన సామగ్రి ఉంది. తాకలేదు. దుండగులు కత్తులతో దాడి చేసారు.

గాయపడి ఆసుపత్రి మహాదేవరెడ్డి

ఈ దాడిలో జయమ్మకు రెండు చోట్ల కత్తి గాయాలవటంతో ఆమె కుప్పకూలింది. అయితే మహాదేవరెడ్డికి కత్తిగాయం కాగా ఆయన్ను హుటాహుటిన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారి కుమారులు, కుమార్తెలు రోదిస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందిన వెంటనే శ్రీకాళహస్తి డివైయస్పి నరసింహా మూర్తి, రూరల్ ఇన్చార్జి సిఐ నాగార్జున్రెడ్డి ఎస్ఐ నరసింహారావులు చేరుకున్నారు. గాయపడిన మహాదేవరెడ్డిని ఏరియా ఆసుపత్రికి తరలించి సంఘటన ఎలా జరిగింది. దొంగలు ఎలావచ్చారు. ఇది దొంగలపనేనా? లేక ఇతర కారణాలు ఏమైనాఉన్నాయా?అని విచారణ చేపట్టారు. మృతిచెందిన జయమ్మ మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దొంగల పనా? లేక ఇతరకారణాలేమైనా ఉన్నాయా?

శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఎంతో కాలం సమర్థవంతంగా పని చేసిన మహాదేవరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు. ఒకరు శ్రీకాళహస్తిలో విద్యాసంస్థలను నిర్వహించుకుంటూ ఉండగా మరొకరు హైద రాబాదులో నివాసముంటున్నారు. అయితే మహాదేవరెడ్డి ఆయన సతీమణి జయమ్మ పుల్లారెడ్డి కండ్రిగలో ఇల్లు నిర్మించుకొని జీవనం గడుపుతున్నారు. 89 సంవత్సరాల వయస్సు కల్గిన మహాదేవరెడ్డిపై ఎవరికి కోపం అనేది ఒక ప్రశ్న. అయితే ఒకవేళ దొంగల పని అయితే ఎందుకు కేవలం జయమ్మ వంటి మీద నగలతోనే సరిపెట్టుకుంటారా? అనేది చర్చనీయాంశంగా ఉంది.అంతేకాక దొంగలు అయితే ఆనవాలు కనబడ కుండా కారం ఎందుకు చల్లుతారు.ఇంటి గోడల మీద రక్తపు మరకలతో ఆధారాలు పరిశీలిస్తున్నారు.అయితే ఇది బాగా ఈ ప్రాంతాలపై అవగాహన ఉన్న వారు మాత్రమే చేసి ఉంటారని భావిస్తున్నారు.సంఘటనకు సంబందించిన మిస్టరిని చేధించుటకు పోలీసులు డాగ్స్క్వాడ్ను రపించారు. క్లూటీంలను రంగంలో దిగారు.మరి పోలీసులు ఈ కేసును సమర్థవంతంగా చేధిస్తామని చెబుతున్నారు.

ఉలిక్కిపడిన గ్రామాలు:

పుల్లారెడ్డికండ్రిగ గ్రామంలో గురువారం ఉదయం జరిగిన సంఘటనకు సంబంధించి చుట్టుపక్కల గ్రామాలు ఉలిక్కి పడ్డాయి.ఇది తెలిసిన వ్యక్తులే చేసి ఉంటారని భావిస్తున్నారు. ఈ పరిసరాలపై బాగా అవగాహన వ్యక్తులే చేసి ఉంటారని భావిస్తున్నారు.

రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

తడ, నవంబర్ 27 ప్రభాతవార్త
రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం తడ మండలం చేనిగుంట గ్రామంలో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పర్యటించారు చేనిగుంట గ్రామస్తులు రైతులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దివంగత నేత వేనాటి పరంధామ రెడ్డి ఇంటి వద్ద రైతులతో సమావేశం అయ్యారు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాలు రైతులకు అందుతున్నాయా లేదా ఆరాతీశారు తడ మండల టిడిపి అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, తడ సొసైటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు తెలుగు గంగా కెనాల్ ద్వారా చేనిగుంట గ్రద్దగుంట అండగుండాల చెరువుకు నీరు అందించాలని కాళంగి నదిపై డ్రాయన్ నిర్మించాలని అదేవిధంగా రైతులకు యూరియాలు సకాలంలో అందించాలని వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సాగుకు సలహాలు సూచనలు అందించాలని కోరారు. రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఇంటింటికి తిరిగి రైతుల సమస్యలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, వేనాటి రాజారెడ్డి, ఓదూరు రవీందర్ రెడ్డి, బొమ్మన్ పళని, చిల్లకూరు తేజ రెడ్డి, సుదర్శన్, లింగారెడ్డి వాసురెడ్డి, వేనాటి గిరి రెడ్డి, నీలకంఠం, జీవ, మండల టిడిపి నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో అంతరాష్ట్ర దొంగలు

కుప్పం,నవంబర్ 27 ప్రభాతవార్త
పుదుచ్చేరి రాష్ట్రంలో చోరీలకు పాల్పడి కుప్పం మండలం కొత్తిండ్లు గ్రామంలో తలదాచుకుంటున్న ఓ అంతరాష్ట్ర దొంగల ముఠాను గురువా రం పుదుచ్చేరి పోలీసులు అదుపులో తీసుకున్నారు. వీరినుంచి సుమారు ఏడు లక్షల నగదు, పన్నెండు తులాల వరకు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. స్థానిక పోలీసుల మేరకు వివరాలిలా.. కుప్పం మండలం మల్లానూరుకు చెందిన తిరుమలేష్, శారద, వల్లి అనే ముగ్గురు కొత్తిండ్లు గ్రామంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వీరు పుదుచ్చేరి, ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల శారద, వల్లి పుదుచ్చేరిలో కాశీకి వెళ్లి వచ్చిన ఓ వృద్ధురాలు తమ బంధువుల ఇంట్లో దాచి ఉంచిన సుమారు 22సవర్ల బంగారం, 1.10లక్షల నగదు ఓ స ంచిలో పెట్టుకుని రోడ్డు దాటుతుండగా శారద, వల్లి కలసి తాము రోడ్డుదాటిస్తామంటూ చెప్పి రోడ్డు దాటించాక వృద్ధురాలినుంచి నగదు, బంగారం కొట్టేశారన్నారు. దీంతో వృద్ధురాలు పుదుచ్చేరి పోలీసులను ఆశ్రయించింది. సిసి టివి పుటేజ్లో ఇద్ద రు కి'లేడీ'లను పోలీసులు గుర్తించి వారి ఆచూకీ తెలుసుకుని కొతి ్తండ్లు చేరుకుని సోదాలు చేసి 7లక్షల నగదు,సుమారు 12తులాలబంగారాన్ని స్వాధీనం

మదనపల్లి కొత్త జిల్లా ఏర్పాటుకు నోటిఫికేషన్

- రెండు రెవెన్యూ డివిజన్లుగా మదనపల్లి..పీలేరు!!
- కొత్తజిల్లాలో పుంగనూరు.. రెండు డివిజన్లలో నాలుగు మండలాలు !!
-అభ్యంతరాలు..సూచనలకు నెల రోజుల ఛాన్స్ !!

కుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త
రాష్ట్రప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేయాలని నిర్ణయించిన విషయం విదితమే. ఇందుకోస ం రాష్ట్ర మంత్రివర్గ సబ్ కమిటీ సైతం ఆయా ప్రాంతాల్లో పర్యటించి తాజాగా సిఎం చంద్రబాబునాయుడుకు కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై నివేదిక అందించింది. ఈనేపథ్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ నూతనంగా మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేశారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు కూడా తెలుగు, ఇంగ్లీష్భాషల్లో గెజిట్ విడుదలకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాకు మదనపల్లి పట్టణం జిల్లా కేంద్రంగా కొనసాగనుంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో ఉన్న పుంగనూరు నియోజకవర్గం మొత్తం మదనపల్లి జిల్లా పరిధిలో చేరనుంది.

రెవెన్యూ డివిజన్లుగా మదనపల్లి..పీలేరు : కొత్తగా ఏర్పాటుకానున్న మదనపల్లి జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకానున్నాయి. మదనపల్లి, పీలేరులను రెండు డివిజన్లుగా ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదించారు. మదనపల్లి డివిజన్లో 11మండలాలు రానున్నాయి. పీలేరు డివిజన్లో 8మండలాలు ఉ ంటాయి. మదనపల్లి రెవెన్యూడివిజన్ పరిధిలోని మదనపల్లి, నిమ్మనపల్లి, రామసము ద్రం, తంబళ్లపల్లి, ములకలచెరువు, పెద్దమండెం, కురబలకోట, పెద్ద తిప్పసము ద్రం(పిటిఎం), బి.కొత్తకోట, చౌడేపల్లి, పుంగనూరు మండలాలను ప్రతిపాదించారు. అలాగే పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో సదు ం, సోమల, పీలేరు, గుర్రం కొండ, కలకడ, కంభంవారిపలి , కలికిరి, వాల్మీకిపురం (వాయల్పాడు) మండలాలు ప్రతిపాదించారు. ప్రస్తుతం పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న పుంగనూరు, చౌడేపల్లి మదనపల్లి డివిజన్కు, సదుం, సోమల పీలేరు రెవెన్యూడివిజన్లో చేరనున్నాయి.

అభ్యంతరాలు.. సూచనలకు అవకాశం : కొత్తగా ఏర్పాటుకానున్న మదనపల్లి జిల్లాకు సంబంధించి ఏదేని అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఆయా జిల్లాల కలెక్టర్లకు నోటిఫికేషన్ వెలువడిన నాటినుంచి నెలరోజుల లోపు సమర్పించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఏది ఏమైనా గత కొనే ్నళ్లుగా జిల్లా ఏర్పాటుకు ఎదురుచూస్తున్న మదనపల్లి ప్రాంత ప్రజల కల త్వరలో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల ్చనుంది. డిసెంబర్ చివరన లేదా జనవరి నాటికి మదనపల్లి అధికారికంగా నూతన జిల్లాగా ఆవిష్కృతం కానుంది.

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న జిల్లా విద్యార్థులకు

కలెక్టర్, ఎస్పీల అభినందనలు

చిత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త:
మాక్ అసెంబ్లీలో చిత్తూరు జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో కలెక్టర్ సుమిత్కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు ఆ విద్యార్థులను అభినందించారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశభవనంలో గురువారం సమగ్రశిక్ష కార్యక్రమం అనంతరం జాతీయ రాజ్యంగ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విజయవాడలోని శాసనసభ ఆవరణలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీని ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. ఈ మాక్ అసెంబ్లీకి సిఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిత్తూరు జిల్లా నుండి ఈ కార్యక్రమానికి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒకొక్క అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒకొక్క విద్యార్థిని మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపిక చేశారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి 9వ తరగతి చదువుతున్న కెఎం హరిణి, పుంగనూరు నుండి 10వ తరగతి విద్యార్థులు జి.పూజ, కె.మేఘనలు, కుప్పం నుండి టెన్త్ విద్యార్థులు జి.శృతి, వి.లోకేష్లు, నగరి నుండి టెన్త్ విద్యార్థి ఎస్.పరిమళ, 9వ తరగతి విద్యార్థి బి.సోఫియా, పూతలపట్టు నుండి 9వ తరగతి విద్యార్థి ఎస్.ప్రవల్లిక, టెన్త్ విద్యార్థి ధీరజ్కుమార్, జిడినెల్లూరు నుండి టెన్త్ విద్యార్థులు పి.శశిర, పి.గోవర్ధన్లు, పలమనేరు నుండి 9వ తరగతి విద్యార్థులు పరిణిత, జి.నందినిలు పాల్గొన్నారు. ఈ విద్యార్థులందరినీ గురువారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమావేశహాలులో కలెక్టర్ సుమిత్కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షాభియన్ పిఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త :
శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ,, సూర్యనారాయణమ్మ, తుడా ఈ ఈ రవీంద్రనాథ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇది అంగన్వాడీ కేంద్రాలా.. లేక బెడ్రూంలా..

బోర్డు కూడా లేని అంగన్వాడీ కేంద్రం- చదువులతల్లి సరస్వతికి అవమానం - పిల్లలకి కానరాని చదువులు

షెడ్డులో అంగన్వాడి కేంద్రం

తొట్టంబేడు నవంబర్ 27 ప్రభాతవార్త
తొట్టంబేడు మండల కార్యాలయానికి 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న బీడికాలనీలో అంగన్వాడీ భవనాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం కోట్లాది రూపాయిలను ఖర్చుచేసి పిల్లలకు మంచి పోషకా హారాలను,విద్య అందించాలని ధృడ సంకల్పంతో ఉంటే చుక్కెదైరుతుంది.ఇక్కడ సుమారు 10 మంది చిన్నారులు చదువుకుంటున్నారు.అంగన్వాడీ కేంద్రంలో ఒక ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తుంది.ఇక్కడ ఉన్న భవనాల పరిస్థితి రోడెక్కింది.తొట్టంబేడు మండలంలో విధులు నిర్వహిస్తున్న సిడిపిఓ శాంతిదుర్గ మండల సమావేశాలు నిర్వహించినప్పుడు అధికారులు,నాయకుల ముందు సమస్యలను తెలియజేస్తునరే తప్ప వాటిని క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలించి నివేదికలు ఇస్తున్నారో లేదో తెలియడంలేదు.అందుకు నిదర్శనంగా బీడి కాలనీలో అంగన్వాడీకేంద్రం రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారు.అసలు ఇక్కడ చిన్నారులకు విద్యను కూడా అందించడంలేదు.నెలనెల మాత్రం వారికి బాడుగలను మాత్రం చెల్లిస్తున్నారు.ఈ రేకులషెడ్డులో పిల్లలకు బోదన బోదించడానికి కూడా వీలు లేని పరిస్థితి అక్కడ రెండు మంచాలు వేసి గోడలకు పిల్లలకు సంబందించిన మ్యాప్లను పుస్తకాలను అతికించి పెట్టి ఎలా చదువు చెబుతున్నారో వారికే ఎరుక.అదేవిధంగా మధ్యాహ్న భోజనం మాత్రం రేకుల షెడ్డులో కాకుండా అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ హెల్పెర్ సహాయంతో భోజనాన్ని అందిస్తున్నారు.అయితే గ్రుడ్లు మాత్రం చిన్న బులెట్ సైజులోపెడుతున్నారు.అన్నం కూడా చిమిడి పోయి ఉన్నది.ఒక్క గ్రుడ్డు 50గ్రాములు ఉండాల్సి ఉండగా అవి 36 నుంచి 38 గ్రాములే ఉన్నాయి.ఈ గ్రుడ్లను సాధారణంగా కోళ్ళ ఫారం యాజమానులు వ్యవసాయాదారులకు ఉచితంగా అందిస్తుంటారు.దీనికి సంబందించిన కాంట్రాక్టర్లకు ఇది వారికి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తోంది.దీని పై సిడిపిఓ,గ్రేడ్ వన్ సూపర్వైజర్ల ను నియమిస్తే వారి పనితీరు సరిగ్గాలేదంటూ బాహాటంగా విమర్శలు వినిపిస్తున్నాయి.దీనిపై సమగ్ర విచారణ జరిపి కొత్త భవనంను ఏర్పాటు చేసి చిన్నారులకు విద్యనందించాలని అక్కడ ప్రాంతవాసులు కోరుతున్నారు.

వైకాపాకు లోకేష్‌యాదవ్ గుడ్ బై..

శ్రీకాళహస్తి నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన యువకుడు,ప్రముఖ పారిశ్రామికవేత్త వైకాపాకు మద్దతుగా ఉన్న లోకేష్‌యాదవ్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. గురువారం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సమక్షంలో బిజెపి కండువాను కప్పుకున్నారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోలా ఆనంద్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. బిజెపి లక్ష్యాలు, ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన తీరును మెచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరుతన్నారని వివరించారు.ఈ సందర్భంగా పార్టీలో కొత్తగా చేరిన లోకేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ 12 సంవత్సరాల పాలనలో దేశానికి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న నిర్ణయాలు సామాన్యుడి భవిష్యత్తును మార్చే విధంగా ఉందన్నారు.అందుకే పార్టీలో చేరానని వివరించారు. ఈ సమావేశంలో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రవమేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీడి కార్మికుల కాలనీలో భూ ఆక్రమణలు

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు నవంబర్ 27 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని బీడికాలనీలో భూములను ఆక్రమించుకుంటున్నారని అక్కడ గ్రామస్థులు వాపోతున్నారు.తరాలు మారినా, యుగాలు మారుతున్నా ప్రస్తుత ప్రభుత్వాలు మారుతున్న ఇక్కడ నిరుపేదల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి.ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ కార్యకర్తలు తమ ఇష్టానురాజ్యంగా పబ్బం గడుపుకుంటున్నారు.తొట్టంబేడు మండలంలో లక్షల,కోట్ల విలువ కలిగిన భూములున్నాయి.వాటిని ఆక్రమించుకుని ఎంచక్కా బిల్డింగ్‌లు కట్టుకోవడమో లేక ఇతరులకు లీజుకు ఇవ్వడం వంటి పనులు చేస్తున్నారు.ఇందులో భాగంగా బీడికాలనీలోని సర్వే నెంబర్ 288,289సంబందించిన ఓ భూమిని చదును చేసి ఆక్రమించి పని ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నట్లు సమాచారం.ఇదంతా రెవెన్యూ అధికారులకు తెలియకుండా జరుగుతుందా అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.అయితే బీడికాలనీలో భూములకు రెక్కలొచ్చాయి.ఇది పంధాగా తీసుకుని కొందరు ఆక్రమణలు జోరుగా సాగిస్తున్నారు.అక్కడ అదేకాకుండా అక్కడ పక్కనే ఉన్న చెరువులను గతంలో అక్రమంగా ఆక్రమించుకుని ప్లాట్‌లను ఏర్పాటు చేసి విక్రయించుకున్నారని స్థానికులు చెబుతున్నారు.దీని పై ఇక్కడ రెవెన్యూ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి..!

చక్రధారి అపార్టుమెంట్‌కు భూమిపూజ

తిరుపతి,నవంబర్ 27ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో అపార్టుమెంట్ సంస్కృతి విస్తరిస్తోంది. ప్రతి మధ్యతరగతి వాసులకు అందుబాటులో ఉండాలనేది నిర్మాణరంగం కాంట్రాక్టర్లు,యజమానులు భావిస్తున్నారు. తిరుపతి రూరల్ తుమ్మలగుంట నలందానగర్ కొనసాగింపులో చక్రధారి అపార్టుమెంట్ నిర్మాణానికి గురువారం ఉదయం భూమిపూజ చేశారు. నగరపాలకసంస్థ కౌన్సిల్ కార్పొరేటర్ కె.నరసింహాచారి ఆధ్వర్యంలో నూతనంగా సెవెన్‌హిల్స్, సెవెన్ యాకర్స్ నినాదంతో నూతనంగా చక్రధారి అపార్టుమెంట్ నిర్మాణం జరగనుంది. గురువారం ఉదయం చేపట్టిన ఈ భూమిపూజ కార్యక్రమానికి తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, సినీనిర్మాత ఎన్‌వి ప్రసాద్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఊకా విజయకుమార్ పలువురు బిల్డర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజమాని నరసింహను తుడ ఛైర్మన్ అభినందించారు.

అప్పుల బాధతో కుటుంబ యజమాని మృతి

ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కేవీబీ పురం, నవంబరు 27 ప్రభాతవార్త:

అప్పుల బాధతో కుటుంబ యజమాని మృతి చెందిన సంఘటన కేవీబీ పురం మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు...కేవీబీ పురం మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీలో చేరిన కాట్రపల్లి గిరిజనవాడలో చంబేటి సుధాకర్(30), సుగుణ భార్యభర్తలు నివసిస్తున్నారు. వారికి గత 16 సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో వారు కూలీ జీవనం చేసుకుంటూ బతుకుతున్నారు. కుటుంబం పరిస్థితుల వల్ల సుధాకర్ భార్య సుగుణ తన సొంత గ్రామం ఆదరం గిరిజన కాలనీకి వెళ్లింది. భార్య వద్దకు సుధాకర్ వెళ్లి ఆ ఇంట్లో ఉన్న గులికలు, పురుగులు మందు తాగి పడి ఉండడం గమనించిన భార్య గ్రామంలోని వారు గమనించి వెంటనే 108 వాహనం ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో సుధాకర్ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంధువులకు అప్పగించారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తగు ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

తహశీల్దార్ కార్యాలయం మార్పు..

తొట్టంబేడు, నవంబర్ 27 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మార్చటానికి జోరుగా సన్నాహాలు సాగిస్తున్నట్టు తొట్టంబేడు మండలాధ్యక్షులు రావిళ్ళ.మునిరాజనాయుడు అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ తుఫాను ప్రాంతాలను తనిఖీ చేసినపుడు తహశీల్దార్ కార్యాలయాన్ని చూపి విస్తుపోయారు. కూలటానికి సిద్దంగా ఉన్న భవనాన్ని వెంటనే సిడిపిఓ భవనాల్లో మార్చాలని ఆదేశించిన విషయం విదితమే. ప్రస్తుతం పనిచేస్తున్న పాత కార్యాలయంలోని భవనాలు పై పెచ్చులుడి శిధిలావస్థకు చేరుకున్నందున్న అక్కడే ప్రక్కనున్న సిడిపిఓ కార్యలయం వద్దకు మారుస్తున్నట్లు మునిరాజనాయుడు తెలిపారు.ఈ మేరకు తహశీల్దార్ భారతి,డిటి జీవన్‌కుమార్,ఎంపిడిఓ సురేంద్రనాథ్,కార్యాలయ రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ నారాయణ,సింగిల్‌విండో చైర్మెన్ భాస్కర్ ముదిరాజ్ సిబ్బంది ఉన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

రొంపిచెర్ల, నవంబర్ 27, ప్రభాతవార్త:



రొంపిచెర్ల మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం రొంపిచెర్ల మార్కెట్ యార్డు కార్యాలయంలో జరిగింది. మార్కెట్ కమిటీ అధ్యకులుగా సుజాత, ఉపాధ్యకులు త్యాగరాజు, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిని శాలువాలు కప్పి, పూల మాలలు వేసి పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పుంగనూరు ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి, బీజేపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీశ్ నాయుడు, జిల్లా కార్యదర్శి మదసు లోకేష్, జనసేన జిల్లా నాయకులు కోలా సోమశేఖర్, పుంగ నూరు ఇంచార్జి చిన్న రాయల్, రొంపిచర్ల మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎ.బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

వంగ తోటల్లో చీడపీడలు. ఆందోళనలో రైతన్నలు

సోమల, నవంబర్ 27 (ప్రభాతవార్త)

గత నెల రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో ఉద్యానవన పంటలలో చీడపీడలు అధికం కావడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా వంకాయ ధరలు ఆకాశాన్ని అంటుతున్న దిగుబడి లేకపోవడం రైతుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు నెలకొన్నా యి. ఎకరా వంగతోట సాగు చేయాలంటే లక్ష రూపాయల వరకు ఖర్చు వస్తుంది. ప్రస్తుతం కిలో 100 రూపాయలు పలుకుతున్న దిగుబడి లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. కొత్త ర కం వైరస్ సోకడంతో పాటు పూత వర్షానికి మంచుకు పూర్తిగా రాలిపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. మరికొన్నిచోట్ల ఆకు కూడా రాలిపోయి చెట్లు చనిపోతున్నాయి. రైతులు ఎలాంటి మందులు వాడాలో తెలిపే వారు లేకపోవడంతో ప్రైవేట్ డీలర్లుచెప్పిన మందులు వాడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ సీజన్లో వేసిన టమోటో వంగ చిక్కుడు లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పూర్తిగా నష్టపోయిన రైతులను ఉద్యాన శాఖ అధికారు లు సందర్శించి నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి సమర్పిస్తే కొంతైనా ప్రభుత్వం నుంచి సహాయం అందేఅవకాశం ఉంది

తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానము హుండీ లెక్కింపు

- తలకోన ఆలయ హుండీ ఆదాయం రూ. 4.15 లక్షలు

యర్రావారిపాలెం, నవంబర్ 27, ప్రభాతవార్త: తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ తిరుపతి ఇన్స్పెక్టర్ పి. ఫణి రాజ శయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 68 రోజులకుగాను హుండీ ఆదాయం లెక్కించడం జరిగిందన్నారు. దేవస్థానం ఆదాయం రూ. 4,15,363 వచ్చిందన్నారు. అన్నదానం హుండీ ఆదాయం రూ.45,872లు వచ్చిందన్నారు. అలాగే తలకోనలో నిర్వహించాల్సిన బహిరంగ వేలం పాటను డిపాజిట్ దారులు రాకపోవడంతో నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ జె. సోమనాథ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు, పాలక మండలి సభ్యులు జి.రాజన్న, సిరివేలు, రమేష్, ఎం.శశికళ, జి రాజేశ్వరి, ఎన్.ఇందిరా , చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఎ. శివ ప్రసన్న శర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పర్యవేక్షించిన కమీషనర్

చిత్తూరుహెల్త్, నవంబర్ 27 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలోని పలమనేరు రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ గురువారం పర్యవేక్షించారు. నగర పరిధిలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు కమీషనర్ నరసింహప్రసాద్ ఆదేశించారు. పలమనేరు రోడ్డు విస్తరణ పనులకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు బుధవారం భూమిపూజ చేసి ప్రారంభించారని ఈ పనులను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ మేరకు దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు మాస్టర్ ప్లాన్ మేరకు 100 అడుగుల రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలంను గుర్తించి మార్కింగ్ చేయాలన్నారు. ఇప్పటికే మార్కింగ్ చేసిన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలకు సంబంధించి ప్రహరిగోడలను తొలగించే ప్రక్రియను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. పశువైద్యశాఖ, కన్నన్ జూనియర్ కళాశాల ప్రహరీగోడలు గురువారం కమీషనర్ పరిశీలించి టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు ఇప్పటి వరకు 810 మీటర్ల మేర ప్రహరీలను తొలగించడం జరిగిందని ఎసిపి నాగేంద్ర తెలిపారు.

నేడు మల్లేశ్వర స్వామి ఆలయంలో కాలభైరవ అష్టమి పూజలు

కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కాలభైరవ అష్టమి చాలా విశేషమైన రోజు. భక్తులు భక్తిశ్రద్ధతో శ్రీ కాలభైరవ స్వామిని పూజలు చేయడం వలన శుభాలు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు తెలిపారు. ఆలయంలో కూష్మాండమాండ దీపము వెలిగించడం. ప్రదక్షిణాలు నిర్వహించడం అర్చనలు ఆచరించడం వల్ల మంచి ఫలితాలుతే శత్రువులు నుండి జయం కలగడం పేదల మంత్ర శక్తి కలిగి ఉంటే కూడా తొలగిపోతాయన్నారు. అకాల మృతి ఆరణం స్వామివారి దర్శనం చేసుకుంటే ఆయుష్య అభివృద్ధి రస్తే అలాగే సంతానం లేని వారికి సంతానం కలుకుట ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. అందువల్ల స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పండితులు హెచ్ఎన్ రాజశేఖర్ దీక్షితులు కోరారు.

దేవస్థానం ఉద్యోగి నిజాయితి:

శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయ ఉద్యోగి నిజాయితితో మహా రాష్ట్రకు చెందిన భక్తుడు తన బ్యాగును మరచి వదలి పెట్టగా రూ.500 రాహుకేతుదోష నివారణ మండపం ఇన్‌చార్జి చంద్రశేఖర్ నిజాయితిగా దానిని అందించి తన జవాబుదారి తనాన్ని చాటుకున్నారు. మహా రాష్ట్రాంలోని ముంబాయికి చెందిన యోగిష్‌దిలిప్ పాటిల్ అనే భక్తుడు కుటుంబసభ్యులతో వచ్చారు. రూ.500ల టిక్కెట్టు కొనుగోలు చేసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.ఈ సందర్భంగా అక్కడ తనచేతి బ్యాగును మరిచారు. ఇది గమనించిన మండపం ఇన్‌చార్యిజ చంద్రశేఖర్ సెక్యూరిటి సిబ్బంది దానిని ఎస్‌పిఎఫ్ అధికారి చంద్రమోహన్‌రెడ్డి సిబ్బందికి అందించారు. వారు తనిఖీ చేయగా అందులో రూ.60వేలు నగదు ఆధార్‌కార్డులుండటంతో అధికారులు గుర్తించి వారికి అప్పగించారు.బాధితుడు దేవస్థానం సిబ్బంది నిజాయితిని ప్రశంసించారు.

బాల్ వివాహ్ ముక్త్ భారత్‌కు మద్దతునిద్దాం

తొట్టంబేడు నవంబర్ 27 ప్రభాతవార్త

ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్టుమెంట్ ప్రగతి సంస్థలు కలిసి బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యాక్ర మాన్ని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు,ా కవిబిపురం మండలాల నుంచి 50 గ్రామాల్లోని గ్రామస్థులు, ప్రభుత్వాధికారులు, ఉపాధ్యాయులు హాజరయ్యా రు.ఈ సందర్భంగా సిడిపి శాంతిదుర్గ మాట్లాడుతూ 100 రోజుల ఈ కార్యచరణకు దేశభవిష్యత్తుకు మార్చే స్వభావం,శక్తి కలిగి ఉన్నాయన్నారు.ప్రభుత్వం చట్టఅమలు సంస్థలు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితోనే ఒక సంవత్సర వ్యవధిలోనే బాల్యవివాహరహిత జిల్లాగా మారుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎటువంటి సహాయ సహకారాలైన తాము అందించటానికి సిద్దంగా ఉన్నామన్నారు.అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి కొవొత్తులతో ప్రదర్శన చేసి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలయ్య, భారతి, ప్రగతి జిల్లా కో ఆర్డినేటర్ రాజారెడ్డి,కమ్యూనిటి షోషల్ వర్కర్స్ మోహన్‌బాబు,లత,డిటి అనిల్, చందమామ కోటయ్య,అంగన్‌వాడీ సూపర్‌వైజర్,వర్కర్స్,మహిళ పోలీసులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వైకాపా మండల అధ్యక్షునికి మాతృవియోగం

శ్రీకాళహస్తిరూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త

వైకాపా పార్టీ మండలాధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తల్లిదండ్రులపై గుర్తుతెలియని దుండగలు దాడి చేశారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారి తల్లి జయమ్మ మృతి చెందగా, తండ్రి మహదేవరెడ్డికి తీవ్ర గాయాలైయ్యాయి. మహదేవరెడ్డి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సమాచారం అందు కున్న మాజీ ఎంఎల్ఎ మధుసూదన్‌రెడ్డి హుటాహు టిన గ్రామానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశిలించి అనంతరం ఆయన సోదరసమానుడైన చెవిరెడ్డి మధూసూదన్‌రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ దారుణమైన హత్యకు కారుకురాలైన వారిని పోలీసులు వెంటనే గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.పరామర్శించిన వారిలో బర్రె హేమభూషన్‌రెడ్డి,గంగిరెడ్డి,రవీంద్రారెడ్డి, సురేష్,శేఖర్‌రెడ్డి, నాథముని,శివారెడ్డి,ముద్దమూడి రవి,ఆర్కాడు ముత్తు,సుమన్,దిలిప్,మున్నారాయల్,శ్యాంలు ఉన్నారు

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రస్తుత తరానికి కాంగ్రెస్ పార్టీని సిద్ధం చేస్తున్నాం

- మాజీ ఎంపి డా॥ జయకుమార్ - జిల్లా పార్టీ అధ్యక్షులకు కీలక బాధ్యతలు !!

కుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ప్రస్తుత తరానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీని సిద్ధం చేస్తున్నట్లు మాజీ ఎంపి, చిత్తూరు జిల్లా పరిశీలకులు డా॥జయకుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ప్రస్తుతం వేరే పార్టీల గురించి మాట్లాడనని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పారదర్శకంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఏం చేయాలనేదిశగా తాము ముందుకుసాగుతున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ కొంత బలహీనంగా ఉందని ఇక్కడ మరలా పార్టీ పుంజుకునేందుకు రాహుల్ గాంధీ జైపూర్‌లో తగు సూచనలు ఇచ్చారన్నారు. ప్రజలను కాం గ్రెస్ పార్టీకి దగ్గర చేసేదిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎన్నికకు తాను పరిశీలకుడిగా వచ్చానన్నారు.ఇదివరకే తెలంగాణాలో మూడు జిల్లాల పరిశీలకుడిగా పనిచేసినట్లుచెప్పారు. ఇకపై జిల్లా పార్టీ అధ్యక్షులకు కీలక బాధ్యతలు ఉంటాయన్నారు. చిత్తూరు జిల్లాలో పది రోజులపాటు ప్రతి నియోజకవర్గంలో పర్యటించి డిసిసి అధ్యక్షుడి ఎన్నిక నివేదికను డిసెంబర్ 8న అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని సృజన్ సంఘటన్ అభయాన్ పేరిట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షులు రాంభూపాల్‌రెడ్డి, ఉడత వెంకటేశ్వరరావు,ఎఐసిసి కోఆర్డినేటర్ డా॥ దామోదరరావు, డిసిసి అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, కుప్పం ఇన్‌చార్జ్ ఆవుల గోవిందరాజులు, నేతలు నిజామ్, మునస్వామి,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

జిడినెల్లూరు ఇన్‌చార్జ్ సిఐగా నిత్యబాబు

గంగాధర నెల్లూరు నవంబరు 27 ప్రభాతవార్త:

గంగాధర నెల్లూరు పోలీస్‌స్టేషన్ ఇంచార్జ్‌గా జి.సత్య బాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈయన చిత్తూరు ఈస్ట్ సిఐగా పనిచేస్తూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు ఆప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐగా అదనపు బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసంతిని డిటిఆర్‌బి కి బదిలీ చేశారు.ఈ సందర్భంగా నిత్య బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు కేటాయింపు

సదుం నవంబర్ 27 ప్రభాతవార్త

సదుంలోని పలు అభివృద్ధి పనులకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నిధులను కేటాయించారు. గార్గేయనది ఒడ్డున ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్‌ను మంజూరు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా గాంధీ రోడ్డులోని మదీనా మజీద్ ఆవరణంలో కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపీ మిథున్ రెడ్డి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు మసీదు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం తిరుపతిలో ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు.

కుప్పంలో కడ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

కుప్పం,నవంబర్ 27 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం పట్టణ సమీపంలో నూతనంగా నిర్మించిన కడ క్యా ంప్ కార్యాలయాన్ని గురువారం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు ప్రారం భించారు. ఈసందర్భంగా వేద పండితులు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో కడపిఎసి సభ్యులు,స్థానిక నేతలు పాల్గొన్నారు.

కన్నీటిపర్యంతమైన ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల

కుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త

రామకుప్పం మండలం వీర్నమలకు చెందిన రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ భూపతి మృతదేహాన్ని చూసి ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్ ఒక్కసారిగా దుఖా:న్ని ఆపుకోలేక కన్నీటిపర్యంత´మయ్యారు. భూపతి మృతదేహం వద్దకు చేరుకోగానే కనీ ్నరుమున్నీరయ్యారు. చిన్నవయసులోనే భూపతి మృతి చెందడం మనసునుకలచివేసిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో భూపతి కుటుంబానికి అన్ని విధాలాఅండగా ఉంటామన్నారు. అనంతరం భూపతి అంత్యక్రియల్లో పాల్గొని స్వయంగా డా॥ కంచర్ల పాడె మోశారు.

ఉచిత రక్తపరీక్షలు సద్వినియోగం చేసుకోండి

కుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో భవ్య సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సోమశేఖర్ కోరారు. సోమవారం ప్రజలకు రక్త పరీక్షల నివేదికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు శ్రీధర్, రెస్కో డైరెక్టర్ శివ, నేతలు లోకేష్, ఖాసి ం, జాలు,సురేష్, ప్రసాద్, బాలు, దేవా, మల్లయ్యనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్ భూపతికి ఘననివాళులు

రామకుప్పం, నవంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ భూపతికి ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు ఘన నివాళులు అర్పించారు. బుధవారం భూపతి దేవరాజపురంలో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన విషయం విదితమే. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ పార్టీ కోసం భూపతి చేసిన సేవలు మరువలేనివని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.చిన్నవయసులోనే భూపతి అశువులుబాసడం బాధాకరమన్నారు.భూపతి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భూపతికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. కాగా డా॥ కంచర్ల భూపతి పాడెను స్వయంగా మోశారు.కార్యక్రమంలో నేతలు మునస్వామి, పట్ర నారాయణ, వెంకటరమణ, ఆంజనేయరెడ్డి, రామూర్తి, చలపతి,చిన్నికృష్ణ, కృష్ణనాయక్, కామరాజునాయక్, విశ్వనాథ్,జయశ ంకర్, జేయి, గంట్లప్పగౌడు, రఫీ, పాండియన్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి

బైరెడ్డిపల్లి, నవంబర్ 27ప్రభాతవార్త

రైతుల అభ్యున్నతికి సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీలో రైతన్నా..మీకోసం కార్యక

తిరుపతి డివిజన్

ఎస్ఎంసి చైర్మన్‌గా పాశం ఉమామహేశ్వరీ

చంద్రగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త:

పనపాకం పంచాయతీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరెంట్ కమిటీ అధ్యక్షురాలుగా పాశం ఉమా మహేశ్వరీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాలలో గురువారం జరిగిన కమిటీ ఎంపికలో టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల సూచనల మేరకు ఆమె ఎన్నిక సుగమం అయ్యింది. అధ్యక్షురాలు ఎన్నికలో వైసిపి ప్రవేశం వుండటంతో అప్రమత్తమైన టిడిపి నాయకులు మేడసాని కుమార్, యం.రమణ, రమేష్, నరశింహులు, జగన్నాధం అప్రమత్తమై అందరినీ ఒప్పించి ఏకగ్రీవం చేసుకున్నారు.

రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ భూపతి అకాల మరణం

పుత్తూరు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త:

కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం విర్నమల గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వి.భూపతి విద్యుత్‌షాక్ ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగం రెడ్డి అన్నారు. గురువారం వారి స్వగ్రామంలో శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఇన్‌చార్జి పి.ఎస్.మునిరత్నంలతో కలసి పరమపదించిన భూపతి భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ కండువా కప్పి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలిపారు. పార్టీ అన్ని విధాలా భూపతి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. పీకేఎం తుడా చైర్మన్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్, కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, రామకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ జయ్, జిల్లా బీసీ కార్యదర్శి లక్ష్మిపతి, పుత్తూరు పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు అడుసుమల్లి నవీన్, కలియబాకం ఆయకట్టు చైర్మన్ రమేష్ నాయుడు, జిల్లా బీసీసెల్ మీడియా కో-ఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలు

పుత్తూరు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త:

ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, వ్యాధి నివారణకు జాగ్రత్త తీసుకోవాలని ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి అన్నారు. సీటీఆర్ నెత్తం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపుని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది అనేక రోగాల కలయిక అని, ఎయిడ్స్ వ్యాధి వస్తే రోగనిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవిందపాళెం ప్రైమరీ ఆరోగ్య కేంద్రం కె.ఆర్.రమేష్ మాట్లాడుతూ అక్రమ సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి, తల్లి నుంచి శిశువుకి, ఒకరు వాడిన బ్లేడ్లను సిరంజిలను మరొకరు వాడినప్పుడు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందుతుందని, కావున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాసులు, బాబురావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సరోజ, లక్ష్మిప్రసన్న, నాగరాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. కళాశాలలో కూడా రెడ్ రిబ్బన్(ఆర్ఆర్‌సీ) ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన కొరకు గ్రూప్ డిస్కషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ బృంద చర్చలో విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని ఎయిడ్స్ వ్యాధి నివారణలో విద్యార్థులు తీసుకోవలసిన జాగత్రల మీద వాదోపవాదాలు చేశారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ షర్మిల, జువాలజీ విభాగ అధ్యాపకులు శ్యామ్సన్ రాజు, వెంకటకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెత్తంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

పుత్తూరురూరల్, నవంబరు 27 ప్రభాతవార్త:

పుత్తూరు మండలంలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సీటీఆర్ నెత్తం గ్రామంలో వలంటీర్లు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.మురళీమోహన్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.అంజాద్‌బాషా ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలసి చెట్లను నాటారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ భూమి యొక్క సమతుల్యాన్ని చెట్లు కాపాడతాయని, చెట్లను అధికంగా పెంచడం ద్వారా గాలి కాలుష్యం తగ్గడమే కాకుండా ప్రజలకు ఆక్సిజన్ సరఫరా మెరుగు పడుతుందని అన్నారు. అలాగే మట్టిని చెట్లు సారవంతం చేయడంతో పాటు భూగర్భ జలాలను కూడా చెట్లు నిల్వ చేస్తాయని ఎన్ఎస్ఎస్ అధికారులు పేర్కొన్నారు.

గొల్లపల్లి భూషణ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

పుత్తూరు రూరల్, నవంబరు 27 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం గొల్లపల్లి గ్రామంలో వైసీపీ కార్యదర్శి బాలహేమ భూషణ్ తల్లి బోడుగల సరోజమ్మ మృతికి సంతాపంగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి రోజా ప్రగాఢ సానుభూతి తెలియజేసి పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో

సత్యవేడు, నవంబరు 27 ప్రభాతవార్త:

సత్యవేడు పట్టణంలోని దళవాయి అగ్రహారం మెయిన్‌స్కూలులో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం తీరు తెన్నులను స్థానిక మండల విద్యాశాఖ అధికారి రవి పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆయన మెయిన్ స్కూలును సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాల అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం పిల్లలు హాజరు, మధ్యాహ్న భోజనం పతకానికి సంబంధించిన పాఠశాలకు అందుతున్న బియ్యం, కోడిగుడ్లు, వంటి నిల్వ తదితర అధికారులను ఆయన పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెంచులక్ష్మమ్మకు పలు సూచనలు ఇచ్చారు.

మా భూములను రక్షించండి మహా ప్రభు..!

సత్యవేడు, నవంబరు 27 ప్రభాతవార్త:

సత్యవేడు మండల పరిధిలోని తమ కాలనీ నివాస పరివాహ భూములను ఆక్రమించిన భూ స్వాములపై చర్యలు తీసుకోవాలంటూ చమర్త కండ్రిగ గిరిజనులు తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతి సమర్పించారు. గురువారం పీవీ పురం పంచాయతీ చమర్త కండ్రిగ గిరిజనులు సత్యవేడు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ మేరకు నిరసన కార్యక్రమం తెలిపారు. వారు మాట్లాడుతూ సర్వే నెం.375,376లలో మొత్తం సుమారు నాలుగు ఎకరాల భూమి ప్రభుత్వ భూమి అని అన్నారు. ఎన్నో తరాలుగా తమ పిల్లలు ఆడుకునే స్థలమని, తమ తాగునీటి బావి ఆ భూమిలోనే ఉందన్నారు. కొంత మంది భూ స్వాములుస్థానిక భూ ఆక్రమ దారులతో కలసి నకిలీ పాసుపుస్తకాలు సృష్టించారన్నారు. ప్రభుత్వ భూమిలో జామాయిల్ చెట్లను ఇటీవల నాటి తాగునీటి బావి వద్దకు కూడా గిరిజనులను అనుమతించడం లేదని వాపోయారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వెంటనే పరిశీలించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమర్తకండ్రిగ గిరిజనులు పాల్గొన్నారు.

ఆగ్నేయ గణపతి ఆలయం కుంబాభిషేకం

శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహి స్తున్న నవసంధి వినాయక ఆలయాల్లో బేరివారి మండపం సమీపంలో వెలసిన ఆగ్నేయ గణపతి ఆలయ జీర్ణోద్ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం శాస్త్రోక్తంగా కుంబాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. మూడు రోజుల పాటు బేరివారి మండపం వద్దహో మాలు,పూజలు నిర్వహించారు.గురువారం ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టెసాయి ప్రసాద్ దేవస్థానం ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టిలు హాజరు కాగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు వేదమంత్రాలతో పునీతమైన కలశల నీటితో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహా మండపంపై ఏర్పాటు చేసిన కలశాలకు అభిషేకం నిర్వహించారు. తరువాత స్థానిక సంప్రదాయమేరకు వినాయక విగ్రహానికి అభిషేకించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేసారు. కార్యక్రమాలను దేవస్థానం సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు రుచికరమైన భోజనం

చంద్రగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త:

ఎస్వీ జూపార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీ, అరిగిలవారిపల్లికి చెందిన దివంగత దలవాయి మునిరత్నం నివాసంలో గురువారం సంవత్సరికం నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం పనపాకం పేట మోడల్ ప్రాథమిక పాఠశాలలో, అరిగిలవారిపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మణి యాదవ్ స్వయంగా పిండివంటలతో కూడిన రుచికరమైన భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం అరిగిల రామచంద్రయ్య, పనపాకం జడ్పీ హైస్కూల్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు, రెడ్డెప్ప రెడ్డి, సురేష్ యాదవ్, శేషాద్రి, మోడల్ స్కూల్ హెచ్ఎం సురేష్‌బాబు, ఎంపిపి స్కూల్ హెచ్ఎం అనుసూయ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ

రామచంద్రాపురం, నవంబర్ 27 ప్రభాతవార్త:

పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తున్నామని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. గురువారం కెకెవి పురం పంచాయతీలో అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్ళి అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 4307 మంది రైతులకు రూ.2.91 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. గత వైసిపి పాలకులు అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థాయికి చేరుకుందన్నారు. కెకెవి పురం పంచాయతీలోని బిసి హాస్టల్‌ను మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన స్వగ్రామం తుమ్మలగుంటకు మార్చుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అదే బిసి హాస్టల్‌ను తిరిగి కెకెవి పురం పంచాయతీకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.రమేష్‌బాబు

చంద్రగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యవంతులు కాగలరని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని బుచ్చినాయుడు పల్లిలో చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళా శాల విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత - పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి రోగాలకు కారణాలను వివరించారు. అదేవిధంగా రోగ లక్షణాలను వివరించి, పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

చిగురువాడ ప్రధాన రహదారి పక్కన వ్యర్థాలు తొలగింపు

- రోడ్డు పక్కల వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తప్పవు : కార్యదర్శి లక్ష్మీదేవి

తిరుపతిరూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ చిగురువాడ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెట్ల కొమ్మలు, చెత్త వ్యర్థాలను పంచాయతీ కార్యదర్శి జెసిబి సాయంతో తొలగించారు. సిపిఆర్ విల్లాస్ పక్కన ధంప్ చేసిన చెట్ల కొమ్మలు, చెట్ల వ్యర్థాలను తొలగించి, పరిసర ప్రాంతాలను కూడా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ రోడ్డు పక్కన, ముఖ్యంగా తిరుపతి బైపాస్ నుంచి పచ్చికాపలం వెళ్ళే ప్రధాన రహదారిలో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలు ధంప్ చేసి వెళ్తున్నారని వాపోయారు. రోడ్డు పక్కల వ్యర్థాలు ధంప్ చేయడాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. ప్రజలు అజాగ్రత్తగా వ్యర్థాలు రోడ్డు పక్కన పడేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు.

గంగమ్మ గుడి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని

తిరుపతిరూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మండలం మంగళం పంచాయతీ పరిధిలోని వేంకటేశ్వర కాలనీ గురువారం గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరిగింది. ఈభూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని, ప్రత్యేక పూజలు చేసారు. గంగమ్మ గుడి నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే నాని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం పంచాయతీలోని సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలుగుగంగ నీరు సరఫరా, పింఛన్లు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం చిందేపల్లి వద్ద ఇచ్చిన ఇంటిపట్టాలను రద్దు చేసి, కొత్తగా ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మహిళలు ఎమ్మెల్యేని కోరారు. చిన్నచిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలువురి పరామర్శలు

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు గ్రామానికి చెంది న గుడ్లూరు నరేంద్రనాయుడు బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం పలువురు ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, పుల్లయ్య, ప్రకాష్‌చౌదరి, చొడవరం శివ,రామారావు,సుబ్బారావు, రామమూర్తి, ముద్దుమూడి రవి, రాజీవ్‌గాంధీ, బాబి,సుధాకర్,కిషోర్ తదితరులుపాల్గొన్నారు.

తిరుపతిలో వడ్డే ఓబన్న విగ్రహ స్థాపనకు సహకరించండి

- వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళి పిలుపు

తిరుపతి విద్య నవంబర్ 27 ప్రభాత వార్త:

ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో వడ్డే ఓబన్న విగ్రహ స్థాపనకు వడ్డెర కుటుంబీ కులందరూ సమిష్టి సహకారం అందించాలని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవుళ్ల మురళి పిలుపు నిచ్చారు.ఈమేరకు వడ్డెర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి నగరంలో వడ్డే ఓబన్న విగ్రహ స్థాపనకు సంబంధించిన స్థల పరిశీలన, నిధుల సేకరణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న విగ్రహ స్థాపన వడ్డెర్ల బాధ్యతగా ముందడుగు వేయాలన్నారు. విగ్రహ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఇది సమాజం గౌరవాన్ని పెంపొందించే కార్యక్రమని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి వడ్డెర కుటుంబం తమ వంతు సహాయాన్ని అందించాలని పిలుపు నిచ్చారు. నిధుల సేకరణలో భాగంగా మురళీతో పాటు మరికొంత మంది ఈ సందర్భంగా స్వయంగా తొలి విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లేపు యోగానంద, జిల్లా నేతలు డి.రమణ, వేముల నాగరాజ్, మదన్,టి.రవీంద్ర, శివ, జగన్నాథం, రోశయ్య, దినకర్, వీరయ్య పాల్గొన్నారు.

ఎస్ వి యు లో పేమెంట్,స్పాన్సర్డ్ క్యాటగిరి అడ్మిషన్స్

తిరుపతి విద్య, నవంబర్ 27 ప్రభాత వార్త:

ఎస్‌వియులో పి.జి. కోర్సులో చేరదలచిన విద్యార్థులు పేమెంట్ అండ్ స్పాన్సర్డ్ కేటగిరి అడ్మిషన్స్ కొరకు పి.జి. సెట్ 2025 లో అర్హత సాధించి ఏ కోర్సులో చేరని విద్యార్థులు అర్హులని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు,కోర్సు ఫీజుతో హాజరుకావాలని తెలిపారు.ఈ కేటగిరిలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదు.ఎంపిక ప్రక్రియ ర్యాంకు ప్రాధాన్యత పై ఆధారపడి ఉంటుంది.ఎం.ఏ,ఎం. కామ్,ఎం.యస్సీ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి 1/12/2025 వ తేదీన ఉదయం 10 గంటలకు డి.ఓ.ఎ. కార్యాలయంలో హాజరుకావాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 0877-2248589 ను సంప్రదించగలరు.

బికాస్ భాగ్‌కు పిహెచ్‌డి ప్రదానం

తిరుపతి విద్య, నవంబర్ 27 ప్రభాతవార్త:

సాహిత్య విభాగంలో ప్రభాకర శంకర జోషి రచించిన భీమాయనం అనే మహాకావ్యం యొక్క సమీక్షణాత్మకం అధ్యయనం అనే విషయంపైన సాహిత్య విభాగం ఆచార్యులు మార్గదర్శకత్వంలో బికాస్ భాగ్ అనే రీసెర్చ్ విద్యార్థి పీహెచ్డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) చేసి అవార్డు పొందడం జరిగినది.ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం ఇన్చార్జి పరీక్షా నియంత్రకులు ప్రొ.ఎ.సచ్చిదానందమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. అవార్డు పొందిన విద్యార్థికి రీసెర్చ్ గైడ్ ప్రొ.సి.రంగనాథన్, సాహిత్య విభాగ అధ్యాపకులు,విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు అభినందనలు తెలియ జేశారు.

నేడు ప్రజాదర్బార్

శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించుటకు 'ప్రజా దర్బార్'ను నిర్వహించనున్నట్లు శాసన సభ్యుడు బొజ్జల వవెంకటసుధీర్‌రెడ్డి గురువారం తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించుటకు జిల్లా స్థాయి అధికారులను రప్పిస్తున్నట్లు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పరిష్కరించుటకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసినట్లు తెలిసింది.ప్రజల వద్దకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చేరే వేదికగా నిలుస్తోందని వివరించారు.శ్రీకాళహస్తి ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ పిలుపు నిచ్చారు.

రాజుల కండ్రిగలో అన్నదాత సుఖీభవ

శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం రాజుల కండ్రిగ గ్రామంలో రైతన్న మీ కోసం' కార్యక్రమాలను గురువారం మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు సారధ్యంలో ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులకు అందించిన ఐదుసూత్రాలను వివరించారు. లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పథకాల గురించి వివరిస్తూ అవ గాహన కల్గించారు. ఈ సందర్భంగా సిఎంచే పంపిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ లేఖని ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు డాక్టర్ మునెమ్మ,యూనిట్ ఇన్‌చార్జి కేశినేని సుబ్రమణ్యం,రవి నాయుడు, సుబ్రమణ్యం రాజు, చెంగల్‌రాజు, ముసలిపేడుబూత్ ఇన్‌చార్జి వై.మనోహర్‌నాయుడు, పెనగడం మనోహర్‌నాయుడు తదితరులుపాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank Together we can

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
తిరుపతి విద్యానగర్ శాఖ, తిరుపతి,
తిరుపతి జిల్లా

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు) దిగువ తెలిపిన **రుణగ్రహీత శ్రీమతి సి.చంద్రయ్య** గారికి చెందిన ఆస్తులను సెక్యూర్డు క్రెడిటారుకు తనఖా/ఛార్జిలో వుంచి నిర్మితంగా **అధీకృత అధికారి, తిరుపతి విద్యానగర్ శాఖ కెనరాబ్యాంక్ వారు తేది: 03.09.2025** జారీ చేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయి వున్న మొత్తం రూ.5,39,314.60 పై లను+వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా వున్నదో అలానే" మరియు "అక్కడ ఏమి వున్నదో అదే అనే పద్ధతిపై **29.12.2025** న వేలం వేయుటకు నిర్ణయించినారు. రిజర్వుధర, ధరావత్తు, స్థిరాస్తుల యొక్క పూర్తి వివరాలు దిగువ తెలుపడమైనది.

స్థిరాస్తి వివరములు:- చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, చంద్రగిరి సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల గ్రామ పంచాయతీ నెం.55 పుదిపట్ల గ్రామ హ్యామ్లెట్, అరుంధతిపురం గ్రామం, పుదిపట్ల గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.180-2, ఇ.నెం.5-6 గల ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: బడి గంగయ్య ఖాళీ స్థలం, పడమర:రాజా వీధి, ఉత్తరం: మల్లారం చిన్నబ్బు ఇల్లు, దక్షిణం: సి.లక్ష్మమ్మ ఇల్లు. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు 38 అ. లేదా 11.59మీ. దక్షిణం వైపు: 38అ. లేదా 11.59మీ. ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 25అ. లేదా 7.625మీ. పడమర వైపు: 25అ. లేదా 7.625మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 950 చ.అ. లేదా 105.55 చ.గ. లేదా 26.38 అంకణముల స్థలం మరియు ఆర్.సి.సి. గ్రౌండ్ ప్లోర్ బిల్డింగ్

రిజర్వు ధర : రూ.33,20,000.00 ధరావత్తు : రూ.3,32,000.00

ధరావతు సమర్పణకు ఆఖారు తేది & సమయం : 26.12.2025 సా.5.00గంటలకు లేదా ఆలోపు. అమ్మకానికి సంబంధించిన పూర్తి నియమ నిబంధనలు కెనరాబ్యాంకు వారి వెబ్‌సైట్ **www.canarabank.com** లోని పొందుపరిచిన "ఈ-ఆక్షన్" అను లింక్‌ను పరిశీలించగలరు. లేదా సీనియర్ మేనేజర్, కెనరాబ్యాంక్, ప్రాంతీయ

ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- ఎన్ఎంయు డిపో కార్యదర్శి కె.వి రత్నం

వెంకటగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త : ఉద్యోగులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఎన్ఎమ్‌యు కార్యదర్శి కె.వి రత్నం తెలిపాడు.జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోలలో ఉద్యోగుల సమస్యలపై జిల్లా కమిటీ సమస్యలు పరిష్కారం కొరకు మెమొరాడం డిపిటి ఓలకు పంపారు. అనేక సమస్యలతో ఆర్టీసీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. డిపిటిఓ జిల్లా కమిటీతో చర్చలు జరిపి అన్ని సమస్యలుపై సానుకూలంగా స్పందించి సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ వి.పూర్ణశ్వరరావు, రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ సతీష్ బాబు, డిపో ట్రెజర ఏ.ఎమ్. గురవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌డిఏ రజాక్, జి సుబ్బారావు, ఎస్ కేజీభాష, పివి కుమార్, మహిళా కమిటి సబ్యులు, ఎస్.కృష్ణప్రియ, గేరేజీ అధ్యక్షులు, సెక్రటరీ ఎన్.కృష్ణా, కె.లక్ష్మణ్ రావు, రహిమాన్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

టిడిపి నేత మృతికి పలువురు సంతాపం



బాలాయపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త: మండలంలోని వాక్యం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నర్రావుల బాబు మృతి చందడంతో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సంతాపం తెలిపారు. నర్రావుల బాబు గూడూరులో రైల్వే గేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరం అన్నారు. బాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. బాబు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. టిడిపి నేత మృతికి మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు మస్తాన్ నాయుడు తదితరులు సంతాపం తెలిపారు.

గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి

కోట, నవంబర్ 27 ప్రభాతవార్త: గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వలన ప్రజలు మూడేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని కెఎస్ఆర్ సేవా సమితి అధ్యక్షులు మంగాపురం రమేష్‌బాబు చెప్పారు. ఆయన గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ నాటి ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు గూడూరు పర్యటన సందర్భంగా గూడూరు నియోజకవర్గాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చిన విషయాన్ని రమేష్‌బాబు గుర్తు చేశారు. అదే క్రమంలో యువగళం పేరుతో నారా లోకేష్ కోటలో బహిరంగ సభలో కూడా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండుసార్లు అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే సునీల్‌కుమార్ గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని చెప్పారన్నారు.

అప్పు అడిగినందుకు మహిళపై దాడి : మండలంలోని మద్దాలికండ్రిగ గ్రామానికి చెందిన అల్లెమ్మ అనే మహిళ అదే గ్రామానికి చెందిన ధర్మయ్య అనే వ్యక్తికి రెండు లక్షలు నగదుతో పాటు 8 సవర్ల బంగారాన్ని ఇచ్చింది. ఆ మేరకు గురువారం బాధితురాలు అల్లెమ్మ తన డబ్బులు ఇవ్వమని అడిగినందుకు ధర్మయ్య ఆమెపై దాడి చేశాడు. దీంతో ఆమె గాయపడి కోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందింది. ఆ మేరకు కోట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

నేడు నాయుడుపేటలో ప్రజాదర్బార్

నాయుడుపేట రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త: తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొంటారని తెలిపారు. నాయుడుపేట మండల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకి వినతిపత్రాల ద్వారా తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

5న మెగా పిటిఎంను విజయవంతం చేయండి

కోట, నవంబర్ 27 ప్రభాతవార్త: డిసెంబర్ 5న కోట మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పిటిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోట మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కార్యక్రమాలు, తల్లులకు రంగవల్లుల పోటీలు, విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టడం, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరుగుతుందన్నారు.

అధ్యాపకుడు రాజా మృతికి సంతాపం

కోట, నవంబర్ 27 ప్రభాతవార్త: మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో గతంలో భౌతికశాస్త్రం అధ్యాపకుడిగా పనిచేసిన రాజా ప్రస్తుతం సూళ్లూరుపేటలోని ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్నారు. గురువారం ఉదయం ఆయన గుండెపోటుతో మృతిచెందారు. ఆయన చిత్రపటానికి ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ మేరకు రాజా మృతి పట్ల కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సంతాపం తెలిపారు. కళాశాల కోఆర్డినేటర్‌గా రాజా అందించిన సేవలను ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి కొనియాడారు. కోఆర్డినేటర్ రాజేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థి

వెంకటగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త: ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.చంద్రశేఖర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 800మీటర్ల పరుగుపోటీలో మొదటి స్థానం, అలాగే 1500 మీటర్ల పరుగు పోటీలో రెండవ స్థానం సాధించి పాఠశాల పాఠశాల గుర్తింపు తెచ్చారు. ప్రిన్సిపాల్ తులసి జ్యోతి విద్యార్థిని అభినందిం చారు. అనేక పథకాలు సాధించాలని ఆమె విద్యార్థికి సూచించారు. మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులందరూ కూడా తమ ప్రతిభను చాటాలని సూచించారు. పాఠశాల సిబ్బంది కూడా విద్యార్థిని అభినందించారు.

నిశ్చితార్థ వేడుకల్లో వైసీపీ నేతల సందడి

వెంకటగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్పర్సన్ దొంతు శారద, బాలకృష్ణ కుమార్తె ప్రీతి, గోకుల చందు నిశ్చితార్థంకు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞ కుమార యాచేంద్ర, రాష్ట్ర ఈసీ సభ్యులు డాక్టర్ మస్తాన్ యాదవ్ తదితరులు పాలొ న్నారు. వారికి అక్షింతలు వేసే ఆశీర్వదించారు. ఏఎం సి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్తిక్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎంఏ నారాయణ, గోపాలకృష్ణ, ధనియాల రాధా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నాసాకు ప్రాజెక్టులను సిద్ధం చేసిన విద్యార్థులు

వెంకటగిరి, నవంబర్ 27 ప్రభాతవార్త: శ్రీ చైతన్య విద్యార్థులు అంతరిక్షంలో ప్రముఖ పరిశోధనా సంస్థ అయిన నాసాకు 7 ప్రాజెక్టు షోద, అధిరోహ, సారధి, చిరాయు, ఆకృతి, లూసెంట్, వ్యోమడాక్స్ అనే పేరులతో ప్రాజెక్టుల ను సిద్ధం చేశారు. 61 మంది విద్యార్థుల రూపొందించారు. ఈ ప్రాజెక్టులను నాసాకు పంపనున్న సందర్భంగా వీరిని కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ విద్యార్థులను అభినందించారు. అంతరిక్ష పరిశోధనలో నూతన ఆవిష్కరణకు నాంది పలకాలని, మానవ జీవితం సైన్స్‌తో మునుపడి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. సైన్సు ద్వారా భవిష్యత్తులో అంతరిక్షంలో మానవ నివాసం ఏర్పాటు తదితర అంశాలు గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులను అభినందించడం గాను యాజమాన్యం అందించిన టీ షర్ట్, డైరీ, పెన్ను, మెడల్, బ్యాడ్జ్ తదితరులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్స్ జానా పరంధామయ్య, ఆలూరు రాజేంద్ర ప్రసాద్, శ్రీదేవి, ఐకాన్ ఇంచార్జ్ నిరంజన్, సిబ్బాచ్ ఇంచార్జ్ నరేష్, డీన్ పెంచలరాజా, డీన్ చంద్రశేఖర్, ఏవో రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ నెలవల జన్మదిన వేడుకలు

నాయుడుపేట రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతులకు టీడీపీ నేత కట్టా వెంకటరమణారెడ్డి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషిచ ఏసి సీఎం చంద్రబాబునాయుడుతో పాటు ప్రజల మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నెలవల జన్మదిన వేడుకలు

దొరవారిసత్రం, నవంబర్ 27 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండల కూడలి వద్ద గురువారం స్థానిక నాయకులు మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం జన్మదిన వేడుకలు భాగంగా కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్థసారథి స్థానిక టిడిపి నాయకులు వంకా సుధాకర్. రమణయ్య మాజీ ఎంపిటిసి ఉదయ్ కుమార్ బట్ట సీనయ్య సంచి విజయ్ కుమార్ మల్లేపల్లి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ అవార్డు అందుకున్న నారాయణ గౌడ్

తిరుపతి విద్య, నవంబర్ 27 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని ఏపీ భవనంలో అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వారు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి పరసారత్నం,డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల అధినేత తిప్పారెడ్డి ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ విద్యార్థులకు సమాజానికి చేసిన సేవలను గుర్తించి అవార్డుతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో పెద్దల సమక్షంలో నన్ను ఫౌండేషన్ వారు సత్కరించడం ఆనందదాయకమని భవిష్యత్తులో సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తానని అదేవిధంగా నన్ను సత్కరించిన నిర్వాహకులకు, ఎన్ఎస్ఎఫ్ ఫౌండర్ నగేష్‌కు గౌడ్ ధన్యవాదములు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టకు...

భూమి పూజ

సదుం, నవంబర్ 27 ప్రభాతవార్త: సదుం రేగల్లు రోడ్డులోని గార్గేయనది ఒడ్డున వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయ ఆవరణలో 30 అడుగుల భారీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం ఆలయ ఆవరణలో భూమి పూజ నిర్వ హించారు. మూడు నెలల్లో ఈ విగ్రహాన్ని పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తీసుకురానున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నాలి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బోయకొండ ఆలయ మాజీ కమిటీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, రెడ్డివారిపల్లె సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మురళీ, మేస్త్రి రాజన్న, మల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కమ్మిరెడ్డి, చాముండేశ్వరి, కుమారస్వామి రెడ్డి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వినాయక పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

కళాకారుడు విద్వాన్ కస్పా పద్మనాభంకు డాక్టరేట్

తిరుపతి,నవంబర్ 27ప్రభాతవార్త: రాయలసీమ రంగస్థలి కళాకారుడు, తిరుమల తిరుపతి టిఎన్‌టియుసి అధ్యక్షుడు కస్ప పద్మనాభంకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఊటీలోని యాక్టింగ్ కల్చరల్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్ పట్టాను అందించింది. కళారంగంలో ఆయన కళాసేవను గుర్తించిన విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ఇవ్వడం సంతోషమని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం డాక్టర్ కస్పా పద్మనాభంను రాయలసీమ రంగస్థలి కళాకారులు కెఎన్ రాజ, లోకప్రభాకర్‌నాయుడు, అరుణ్‌రాయల్, బ్రహ్మానందరెడ్డి, అన్నారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, గంగయ్య, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులు దుశ్శాలువతో సన్మానించి మెమొంటోతో ఘనంగా సత్కరించారు.

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి

- పొదుపు రుణాలపై గ్రామీణ మహిళలకు విస్తృతంగా అవగాహన

- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త: ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సిఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచన అని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశభవనంలో గురువారం జిల్లాలోని వివిధ బ్యాంకుల సమన్వయంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై బ్యాంకు మేనేజర్లు, ఎపిఎంలతో ఈ ఏడాది ఆర్థిక బ్యాంకు లింకేజీ రుణాల పురోగతిపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పొదుపు మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి డిఆర్‌డిఎ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి పెండింగ్‌లో వున్న బ్యాంకు లింకేజీ, ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఎస్‌హెచ్‌జి సంఘాల్లో వున్న సమస్యలను పరిష్కరించాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు నిర్దేశించిన ప్రణాళికను సిద్ధం చేసి బ్యాంకుల నుండి రుణాల మంజూరుకు కృషి చేయాలన్నారు. డిఆర్‌డిఎ ఎపిఎంలు, బ్యాంకు మేనేజర్లు సమన్వయం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. గ్రామ స్థాయిలో ఎపిఎంలు పొదుపు సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అర్హత కల్గిన ప్రతి పొదుపు మహిళకు రుణం రుణం మంజూరులో కీలకపాత్ర పోషించాలన్నారు. అలాగే ఏప్రిల్ నుండి నవంబర్ వరకు ఎంత మందికి రుణాలు మంజూరు చేశారు! రుణాల కోసం బ్యాంకుల్లో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి! అనే వివరాలను తనకు నివేదించాలని ఆదేశించారు. వివిధ బ్యాంకులు పొదుపు మహిళలకు రుణాలు మంజూరు చేయడంలో చాలా వెనుకబడి వున్నాయని, జనవరిలోపు నిర్దేశించిన లక్ష్యాలను అధికమించాలని ఆదేశించారు. సిఎం ప్రతి మహిళను లక్షాధికారి చేయాలని అనేక సంస్కరణలు చేపడుతున్నారని, జిల్లాలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వంద ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకు మేనేజర్ సమావేశంలలో అంగీకరించారు. ఇందుకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక, ఇతర సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ డిఆర్‌డిఎ పిడి శ్రీదేవిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిష్, ఇండియన్ బ్యాంకు, నాబార్డు ప్రతినిధి ఇందిర, ఎస్‌బిఐ ఆర్ఎం పరశురామ్, యుబిఐ ఆర్ఎం రాకేష్, కెనరా బ్యాంకు ఆర్ఎం రామ్మోహన్, బ్యాంకు మేనేజర్లు, డిఆర్‌డిఎ ఎపిఎంలు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకులు పక్కాగా పూర్తి

- కౌలు రైతులకు విరివిగా రుణాలు

- డిసిసి, డిఎల్ఆర్ సమీక్షా సమావేశంలో కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నాగార్జున వీడియో కాన్ఫరెన్స్ హాలులో గురువారం లీడ్ బ్యాంకు ఆధ్వర్యం లో జరిగిన డిసిసి, డిఎల్ఆర్ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకులు సకాలంలో విరివిగా రుణాలు అందించి జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సంక్షేమ పథకాలను బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. రైతుల పంటల సాగు కోసం పంట పెట్టుబడిగా అవసరమైన రుణాలు, అలాగే పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమలకు షార్ట్‌టర్మ్ క్రాప్ ప్రొడక్షన్, వెలుగు, డిఆర్‌డిఎ గ్రూపు సభ్యులకు సూక్ష్మ రుణాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు మంజూరు చేయాలన్నారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామివేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్దిదా రులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే పిఎంఇజిపి రుణాలకు సంబంధించి పెండింగ్‌లో వున్న దరఖాస్తులను త్వరితంగా పరిశీలించి రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ మున్సిపాల్టీలకు సంబంధించి మెప్మా ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధికి బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. ఆర్బీఐ లీడ్‌బ్యాంకు అధికారి రోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ మీ డబ్బు మీ యొక్క కార్యక్రమంలో భాగంగా అన్క్లెమ్ డిపాజిట్లను క్లెయిమ్స్ చేసుకోవాలని, దీనిపై బ్యాంకు అధికారులు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల్లో 65 కోట్ల రూపాయలు ఆన్క్లెమ్ డిపాజిట్లుగా వున్నాయన్నారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎపిఆర్‌ఓ రోహిత్ అగర్వాల్, ఎల్‌డిఎం హరీష్, డిసిసి కన్వీనర్ ఇందిరా, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, వివిధ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతతో గడువులోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, నవంబర్ 27 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులకు సంబంధించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే ప్రారంభం కాని వసతి గృహాల పనులను త్వరితగతిన ప్రారంభించాలని మిగిలిన వసతి గృహాల పనుల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీరావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాల అబివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన అన్ని మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సంబంధితశాఖ అధికారులు మరమ్మత్తులను గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) సమీకరించి మరమ్మతులు చేపడుతున్నామని, మన జిల్లాలో అన్ని వసతి గృహాల్లోని, అవసరమైన మరమ్మతులు మరుగుదొడ్లు రిపేర్లు, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మతులు, ఆర్వో తాగు నీటి ప్లాంట్ వంటి మరమ్మత్తులు పనులను నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం మెటీరియల్ వాడరాదని సంబంధిత అధికారులను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పర్యవేక్షిం చాలని ఆదేశించారు. సదరు మరమ్మతుల పనులను పురోగతిని, నాణ్యతను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని ఆన్నారు. రానున్న రోజుల్లో నైరుతి ఋతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల జారీ చేసిన నేపథ్యంలో సంఘీక సంక్షేమశాఖ వసతి గృహాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బి సి సంక్షేమ అధికారి భరత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖా అధికారి రాజా సోము, జిల్లా కోఆర్డినేషన్ అధికారి పద్మజ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ జయ కుమార్, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓల నియామకానికి సత్వరం ప్రతిపాదనలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో...

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్

చిత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓలను నియమించడానికి సత్వరం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి గురువారం రాష్ట్